మాట తప్పని ప్రభుత్వం మాది

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విశ్వసనీయతకు మారుపేరని, తమది మాట తప్పని ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. పింఛన్ల పెంపు, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాల అమలు, భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సన్నద్ధం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి వివిధ జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు పింఛన్లను ప్రతీఏటా పెంచుతూ, జనవరి నుంచి రూ.3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి 1 నుంచి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పండుగను నిర్వహిస్తామని చెప్పారు. అలాగే రుణభారం నుంచి అక్కాచెల్లెమ్మలకు విముక్తి కల్గించేందుకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలను జనవరి 23 నుంచి 31 వరకు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ.25వేల కోట్ల బకాయిలను 4 విడతల్లో రద్దు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఈ మేరకు ఇప్పటికే మూడు విడతల రద్దు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగో విడత ఆసరా విడుదల కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని చెప్పారు. సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా సుమారు రూ.14 కోట్ల వ్యయంతో, విజయవాడలో 19 ఎకరాల్లో నిర్మించిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జనవరి 19 న జరుగుతుందని చెప్పారు. భారత రత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరికీ చేరవేయాలన్న లక్ష్యంతో, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతీ సచివాలయం నుంచి కనీసం ఐదుగురు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లనున్నట్టు చెప్పారు. 45 ఏళ్లు పైబడిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ పేద మహిళలకు అండగా నిలిచేందుకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ చేయూత పథకం నాలుగో విడత ఫిబ్రవరి 5 నుంచి 14 అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై వలంటీర్లకు వీడియో చిత్రాల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు స్ఫూర్తి నిచ్చేలా మూడు ప్రభుత్వ పథకాలపై చిత్రీకరించే బెస్ట్ టెస్ట్ మూవీస్‌కు నగదు బహుమతులను అందించనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 15, 16 తేదీల్లో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఇచ్చి వలంటీర్లను సన్మానిస్తామని, అదేరోజు బెస్ట్ టెస్ట్ మూవీస్‌కు బహుమతి ప్రదానం ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి మంత్రి బూడి ముత్యాలనాయుడుతోపాటు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి డాక్టర్ పి.సురేష్‌బాబు, ఎంఎల్‌ఏలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

బూత్‌కమిటీల ఏర్పాటుపై దృష్టి సారించండి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమంచి

విశాలాంధ్ర -జామి: గజపతినగరం నియోజక వర్గం పరిధి లోని మండలానికి చెందిన 12 గ్రామాలకు సంభందించి బూత్‌కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు సూచించారు. గురువారం మండలంలోని విజినిగిరి గ్రామంలో బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో కుసుమంచి మాట్లాడుతూ 11మంది సభ్యులతో బూత్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో కేంద్ర చేపడుతున్న పలు సంక్షేమపథకాల గురించి వివరించాలన్నారు. ఇటీవల ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా కులవృత్తుల వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతోందన్నారు. అర్హులైన వారిని నమోదు చేసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికలలో బీజేపీ పార్టీకి తగిన ఆదరణవచ్చేలా చూసే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశంలో గజపతినగరం నియోజకవర్గ కోకన్వీనర్ సరిది దుర్గాగ ప్రసాద్‌తోపాటు మండల బీజేపీ అధ్యక్షుడు చలపరెడ్డి వెంకటరావు, యువమోర్చా నేతలు శగడం సరేష్,రాము,నాయుడు సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రూ.5.81 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

జిల్లా ఇన్ ఛార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు

విశాలాంధ్ర-నెల్లిమర్ల/భోగాపురం: ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా వున్న బూడి ముత్యాల నాయుడు నెల్లిమర్ల నియోజకవర్గంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. రూ.5.81 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుతో కలసి ప్రారంభించారు. ముందుగా భోగాపురంలోని సుందరపేట వద్ద రూ.3.95 కోట్ల నాబార్డు ఆర్ధిక సహాయంతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం రామతీర్ధంలోని శ్రీరామస్వామి వారి ఆలయం వద్ద రూ.75 లక్షల కామన్ గుడ్ ఫండ్ నిధులతో చేపట్టిన భాస్కర పుష్కరిణి అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. తొలుత శ్రీరామస్వామి వారి ఆలయాన్ని బూడి ముత్యాల నాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తదితరులు దర్శించుకున్నారు. ప్రముఖులకు ఆలయ కార్యనిర్వహణాధికారి కిషోర్ కుమార్, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం అర్చకులు ప్రముఖులకు ఆశీర్వచనాలు అందజేశారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో రూ.1.11 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ఆరోగ్యకేంద్రం భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో డి.ఎం.హెచ్.ఓ. డా.భాస్కరరావు, డి.సి.హెచ్.ఎస్. డా.గౌరీశంకర్, వైద్య ఆరోగ్య మౌళిక సదుపాయాల సంస్థ ఇ.ఇ. సత్యప్రభాకర్, రామస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, చైర్ పర్సన్ బంగారు సరోజిని, నియోజకవర్గ పరిశీలకులు అంధవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

30న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల 30న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహి స్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు ఎన్నారై హాస్పిటల్ సీఈఓ ఎస్ శ్రీనివాసన్ తెలియచేసారు. గురువారం స్థానిక ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ డిసెంబర్ నెలను వ్యాధుల నివారణ-నిర్ధారణ..చికిత్సఅనే విషయంపై వివిధ వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 30న శనివారం మహారాణి పేటలో గంటి ప్రసాదం స్మారక భవనం నందు ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియో, ఆర్థో, గైనిక్, పెడియాట్రిక్, డెంటల్, ఆస్తమా, (పల్మా నోలోజి) సంభదిత వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు నిర్వహిస్తా మన్నారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ జరుగుతుందని వైద్య శిబిరానికి

43వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ మీట్స్ లో పతకాలు

అభినందించిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాలోని రామాయపట్నంలో డిశంబరు 24, 25 తేదీల్లో నిర్వహించిన 43వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ - 2023 పతకాలు సాధించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. దీపిక గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ - క్రీడల పట్ల అనక్తి కలిగిన వారికి వయస్సుతో పని లేదని, క్రీడల పట్ల ఆసక్తి, సాధనతో నేడు మాస్టర్స్ అథ్లెటిక్ మీట్లో పాల్గొని పతకాలు సాధించిన పోలీసు ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసు ఉద్యోగులు నిరూపించారన్నారు. జిల్లా పోలీసు శాఖలో ఎఎస్ఐ, కానిస్టేబులుగా పనిచేస్తున్న త్రినాధరావు, వెంకటేశ్వరావు మరియు రిటైర్డ్ హెడ్ కానిస్టేబుళ్ళు శంకరరావు, దుర్గారావులు క్రీడల పట్ల ఎంతో ఆసక్తితో సాధన చేసి, రాష్ట్ర స్థాయిలోపతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని, వారి క్రీడా స్ఫూర్తి యువతకు ఆదర్శనీయమన్నారు.ప్రకాశం జిల్లాలో నిర్వహిం చిన మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2023లో పాల్గొన్న విజయనగరం రూరల్ పోలీసు స్టేషనులో పని చేస్తున్న ఎఎస్ఐ త్రినాధరావు 55ం విభాగంలో షాట్పుట్, లాంగంప్, ట్రిపుల్ జంప్, 4ఐ100 మీటర్ల రిలే పరుగులో నాలుగు రజత పతకాలు, (45ం విభాగం)లో పాల్గొన్న ఎఆర్ కానిస్టేబుల్ నడిపేన వెంకటేశ్వరరావు 800మీటర్లు, 1500 మీటర్లు, 5 కిలోమీటర్లు పరుగులో మూడు బంగారు పతకాలు, 4%ఇ%100 మీటర్లు రిలే పరుగులో కాంస్య పతకం, (70ం విభాగం)లో పాల్గొన్న రిటైర్డ్ ఎఆర్ హెడ్కానిస్టేబుల్ మజ్జి శంకరరావు 5 కిలోమీటర్లు నడక పోటీలో బంగారు పతకం, 100 మీటర్లు పరుగు, షాట్పుట్లో రెండు కాంస్య పతకాలు, (75ం విభాగం)లో పాల్గొన్న రిటైర్డ్ హెడ్కానిస్టేబులు జక్కం దుర్గారావు హేమర్ త్రో పోటీలో బంగారు పతకం, డిస్క్ లో కాంస్య పతకం సాధించారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన ఎఎస్ఐ త్రినాధరావు, ఎఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ హెడ్ కానిస్టేబుళ్ళు మజ్జి శంకరరావు, జక్కం దుర్గారావులను విజయనగరం రూరల్ సిఐ టివి తిరుపతిరావు, ఆర్ఎస్ఐ టి. శ్రీనివాస రావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.

ఆస్పత్రి ఉన్నా వైద్య సేవలు సున్నా...

అత్యవసర వేళల్లో కానరాని వైద్య సిబ్బంది

సేవలు అందక ఇబ్బందులు పడుతున్నరోగులు

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నా సేవలు మాత్రం సక్రమంగా అందడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆస్పత్రిలో పగలుతో పాటు రాత్రి సమయంలో కూడా వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలి. ఉదయం నిర్ణీత వేళల్లో వైద్యులు, వైద్య సిబ్బంది వచ్చేవరకు విధుల్లో ఉండాలి. రోగులు వచ్చినా రాకున్నా సిబ్బంది మాత్రం అందుబాటులో ఉండాలి. మరి వైద్యుల పర్యవేక్షణ లోపమో పాలకుల నిర్లక్ష్యమో తెలీదు గాని వైద్యసేవలు మాత్రం సరిగా అందడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన దేబార్కి రవి అనే వ్యక్తి అతని భార్య సుశీల విరోచనాలతో బాధ పడుతుండగా గురువారం ఉదయం అత్యవసర పరిస్థితుల్లో 6.10గంటలకు ఆస్పత్రికి తీసుకువచ్చి 7.30గంటల వరకు పేషెంట్ తో వేచి ఉన్నప్పటికీ వైద్యసిబ్బంది కానరాకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రికి తరలించాల్సి వచ్చింది. ఇప్పటికైనా వైద్యాధికారులు అప్రమత్తమై సక్రమంగా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మూడు అంతస్తులు భవనం పై నుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -రామభద్రపురం : మూడంతస్తులు భవనం పై నుండి జారిపడి ఒక వ్యక్తి మృతి చెందా డని స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు గురువారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ఈనెల 27న కొట్టక్కి బ్రిడ్జి కి సమీపంలో ఉన్న లేఔట్ వద్ద బిల్డింగ్ పనుల్లో భాగంగా విజయనగరం గాజులరేగ రాళ్ల వీధికి చెందిన బెల్లన పైడ్రాజు 58సం బుధవారం మధ్యాహ్నం కొత్తగా నిర్మిస్తున్న మూడంతస్తుల భవనంపైనుండి కిందకి జారి పడిపోయాడు. ఈ విషయం గమనించిన అక్కడ ఉన్న తోటి కూలీలు సహాయంతో విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం పైడిరాజు మృతి చెందాడని తెలిపారు. మృతుడు భార్య కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించిన నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టోపై బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ మండలం కోల్లయ్యవలస పంచాయతీ పులిగెడ్డ గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి భవిష్యత్ గ్యారెంటీ బాండ్లు పంపిణీ మరియు ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగారురాజుతో పాటూ పూసపాటిరేగ మాజీ ఎంపిపి మహంతి చిన్నం నాయుడు,పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, మాజీ సర్పంచ్ దువ్వ అప్పలస్వామి ,కాకి అప్పన్న , కొమర కొర్లయ్య బూత్ ఇంఛార్జి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ సేవలకు అంకితమవుతున్న సచివాలయ సిబ్బంది

- మంత్రి బొత్స సత్యనారాయణ

- సచివాలయం, ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-గుర్ల : గ్రామాలలో సచివాలయాల పరిధిలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ, ఎవరికి ఏ అవసరం ఉన్నా హాజరవుతూ, ప్రజల సేవలకు అంకితమవుతున్నారని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గుర్ల మండలం కోటగండ్రేడు గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాలను ఆయన గురువారం ప్రారంభించారు. జలజీవన్ మిషన్ క్రింద ఏర్పాటు చేసిన ఇంటింటికీ కొలాయిలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఈ నాలుగున్నర ఏళ్లలో కోటగండ్రేడు, కలవచర్ల గ్రామాల్లో 550 మందికి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. జనవరి 1 నుంచి పింఛన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచి అందజేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, దాని ప్రకారం వైఎస్ఆర్ ఆసరా ఇప్పటికే మూడు విడతలుగా చెల్లించారని, వచ్చేనెల 23న నాలుగో విడత చెల్లిస్తారని చెప్పారు. వైఎస్ఆర్ చేయూత 45 ఏళు దాటిన రూ.18,750 అందజేస్తూ అండగా నిలిచారని అన్నారు. తాను మూడు సార్లు శాసన సభ్యునిగా పనిచేసినా, ఇంత ఎక్కువలో సంక్షేమ పథకాలను ఎన్నడూ అమలు చేయడం జరగలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా సేవలను అందిం చేందుకు సచివాలయ వ్యవస్థ దోహదపడిందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచడం జరిగిందని, ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా గ్రామంలోనే వైద్య సేవలను పొందే అవకాశాన్ని కల్పించడం జరిగిందని చెప్పారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అర్హులందరికీ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఇచ్చిన హామీల్లో దాదాపు 99 శాతం అమలు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌సి డాక్టర్ పి.సురేష్‌బాబు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఆర్‌డిఓ బి.శాంతకుమారి, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు, మండల స్పెషల్ ఆఫీసర్ ఉమాశంకర్, ఎంపిపి ప్రమీల, ఎంపిడిఓ కల్యాణి, తాశిల్దార్ పద్మావతి, ప్రజాప్రతి నిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమ్మెకు ఏఐటియుసి మద్దతు

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా 3వ రోజు సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం సమ్మె శిబిరం వద్ద భజన పాటలు పాడుతూ, తాళాలు చరుస్తు, డోలక్కు మ్రోగించి వినూత్నంగా నినాదాలు ఇచ్చి నిరశన తెలిపారు. సమ్మెకు ఏఐటియుసి జిల్లా కన్వీనర్ ఆర్వీఎస్ కుమార్ శిబిరానికి వచ్చి మద్దతు పలికారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, కార్యదర్శి యమ్మల మన్మదరావు, ఎపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి జిల్లా కన్వీనర్ బివి రమణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. జీవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈవి నాయుడు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు మద్దతు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడుతో చర్చలు జరిగాయి కానీ చర్చలు విఫలమయ్యాయి. ఈ సందర్భంగా ఆర్వీఎస్ కుమార్, గొర్లి వెంకటరమణలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆప్కాస్ విధాన కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ వర్కర్లందరికీ హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సింహాచలం, పదాల గాంధీ, మామిడి శివ, బంగారు రాజేష్, గుంట్రెడ్డి గంగయ్యలు, నాగవంశం మల్లేసు, బంగారు రవి, వరదరాజు, నిర్మల ఇప్పలమ్మ, పాపులమ్మ, పడాల సంతు, వెంకన్న, సాయి, రవి, సత్తిరాజు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నేడు జగనన్న విద్యాదీవెన నిధులు జమ

విశాలాంధ్ర-పార్వతీపుర : జగనన్న విద్యా దీవెన పథకం క్రింద 2022-23 త్రైమాసికానికి సంబంధించి 16,033 మంది విద్యార్థులకు రూ.10,40,93,202 కోట్లు శుక్రవారం తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా ఎస్సి, ఎస్టి, బిసి, ఇబిసి, ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థుల చదువుకు అయ్యే పూర్తి ఖర్చు/ఫీజులు ప్రభుత్వమే భరిస్తుంది. జిల్లాలో పార్వతీపురం నియోజకవర్గంలో 4,296 మంది విద్యార్థులకు 3,04,78,459 రూపాయలు, కురుపాం నియోజకవర్గంలో 4,229 మంది విద్యార్థులకు 2,58,82,964 రూపాయలు, పాలకొండ నియోజకవర్గంలో 4,304 మంది విద్యార్థులకు 2,70,25,335 రూపాయలు, సాలూరు నియోజకవర్గంలో 3,204 మందికి 2,04,07,444 రూపాయలు వెరసి 16,033 మంది విద్యార్థిని విద్యార్థులకు 10,40,93,202 రూపాయలు జమ అవుతుంది. ఇందులో వెనుకబడిన తరగతులకు చెందిన 9,534 మంది విద్యార్థులకు 6,53,56,353 రూపాయలు, షెడ్యూల్డు తెగలకు చెందిన 3,413 మంది విద్యార్థులకు 1,57,52,457 రూపాయలు, షెడ్యూల్డు కులాలకు చెందిన 2391మంది విద్యార్థులకు 1,75,97,097 రూపాయలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన 480 మంది విద్యార్థులకు 37,32,160 రూపాయలు, కాపు కులానికి చెందిన 175 మంది విద్యార్థులకు 13,46,904 రూపాయలు, ముస్లిం మైనారిటీకి చెందిన 29 మంది విద్యార్థులకు 2,21,877 రూపాయలు, క్రిస్టియన్ మైనారిటీకి చెందిన 11 మంది విద్యార్థులకు 86,354 రూపాయలు విద్యాదీవెన నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ కానుంది.

అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకు పోరాటం

జనసేన గేదెల రుషివర్ధన్

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలో అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొన్న మండలంలో అంగన్వాడి సమస్యలు గత పది రోజులుగా పోరాడుతున్నారని, వారికి న్యాయం జరిగే వరకూ టీడీపీ, జనసేన వీరికి అండగా నిలుస్తుందని జనసేన సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషి వర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గేదెల రిషివర్ధన్‌తో పాటూ మక్కువ మండల టిడిపి సీనియర్ మామిడి ప్రసాదు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఒకటవ తేదీ నుండి రూ.3వేల పింఛన్

విశాలాంధ్ర -పార్వతీపురం/ బెలగాం: జనవరి ఒకటవ తేదీ నుండి మూడు వేల పింఛన్ వైఎస్ ఆర్ పింఛను కానుకగా అందించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాల కింద నిర్వహించే కార్యక్రమాల కోసం ముందుగానే షెడ్యూల్ ను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని షెడ్యూల్ ని రూపొందించుకోవాలని, ఆయా కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించాలని, జనవరి 23వ తేదీ నుండి 31వ తేదీ వరకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం, ఫిబ్రవరి 5వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందని, చేయూత కింద 5 నుంచి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి, అలజంగి జోగారావు, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విక్రంపురంలో ఆడదాం ఆంధ్ర

విశాలాంధ్ర-కొమరాడ: విక్రంపురంలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమం మూడో రోజు ఆడదాం ఆంధ్ర కార్యక్రమం విక్రం పురం గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న విక్రం పురం మార్కొండ పుట్టి గ్రామంలో సంబంధించి గురువారం విక్రం పురం గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం, భాగంలో కబడ్డీ ఆటలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసిపి నాయకులు మాజీ డిసిఎం వైస్ చైర్మన్ కలింగ మల్లిబాబు ఆవిడ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడలు పై ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఎంతో గొప్పగా ఉపయోగపడుతుందని అలాగే చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలంటూ క్రీడలు వల్ల ఆరోగ్యం గాను మానసిక ఉల్లాసంగా ఉంటారని ప్రతి ఒక్క వ్యక్తి ప్రతిరోజు ఏదో ఒక క్రీడను ఎంచుకొని ఆడితే ఆరోగ్యం కూడా బాగుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి

మా సర్వీసువివరాలు నమోదుచేయండి- మాకు ఉద్యోగ భద్రత కల్పించండి

ఎనర్జీ అసిస్టెంట్లు (విద్యుత్)విజ్ఞప్తి

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం: సచివాలయాల ఉద్యోగుల క్రింద 2019 అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నియామకం చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందులో నియమించిన ఎనర్జీ అసిస్టెంట్లు(విద్యుత్ శాఖ పరిధిలో) నేడు తమఇబ్బందులను పరిష్కారంచేసి ఆదుకోవాలని జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఒలకు గురువారం వినతిపత్రాలను అందజేశారు. శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ ఉన్నందున జిల్లా కలెక్టర్లులను కూడా కలిసి వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. వివరాల్లోకి వెళ్ళితే రాష్ట్రంలో 7329మంది ఎనర్జీ అసిస్టెంట్లు 2019 అక్టోబరు నెలలో విధుల్లోచేరారు. అప్పట్లో మిగిలిన సచివాలయం ఉద్యోగులంతా ఎంపిడిఓ కార్యాలయంలో,సచివాలయంలో జాయినింగ్ ఉత్తర్వులు ఇచ్చి జాయిన్ కాగా, వీరుమాత్రం ఇటు ఎంపిడిఓ కార్యాలయంలోగాని, వారికి కేటాయించిన సచివాలయంలోకాకుండా విద్యుత్ అధికారులకు అందజేసి జాయిన్ అయ్యారు. వారికి ప్రతీనెల వేతనాలు విద్యుత్ కార్పొరేషన్ నుండి వస్తున్న వారికి సచివాలయం ఉద్యోగులవలే ఇతర నియమాలు వర్తించడం లేదని ఇప్పుడు తెలుసుకున్నారు. ఉద్యోగంలో చేరినవెంటనే ప్రారంభం చేయ్యాల్సిన ఎస్ ఆర్ (సర్వీస్ రిజిష్టర్) ఇంతవరకు వారికి ప్రారంభం కాలేదు. దీంతో వారికి ప్రభుత్వ పరంగా అందాల్సిన బెనిఫిట్స్, ఇంక్రిమెంట్లు అందడం లేదు. దీంతో పాటు వారికి ఇంతవరకు సిఎఫ్ఎంయస్ ఐడి కూడా లేకపోవడం గమనార్హం. వారికి ఎటువంటి సెలవులు కూడా పెట్టుకునే అర్హత లేదని వాపోతున్నారు. జాబ్ చార్ట్ ప్రకారం పనిచేస్తున్న తమకు జరుగుతున్న అన్యాయం ఇప్పుడు తెలిసి నేడు కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రాలు అందజేస్తున్నట్లు జిల్లాలోని పలు మండలాలకు చెందిన ఎనర్జీఆసిస్టెంట్లు పలువురు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయానికి,సచివాలయానికి వెళ్లి ఎస్ ఆర్ గూర్చి, ఇంక్రిమెంట్లు, ఇతర బెనిఫిట్స్ గూర్చి అడిగితే తమకుసంబందంలేదని చెబుతున్నారని వాపోతున్నారు. విద్యుత్ అధికారులకు అడిగిన తమకు సరైన సమాధానం దొరకడం లేదని వాపోతున్నారు. ఉద్యోగంలోచేరి నాలుగేళ్లు గడవగా రెగ్యులర్ అయి రెండేళ్లు పూర్తయిన తమకు రావాల్సిన ఇంక్రిమెంట, బెనిఫిట్స్ అందకపోవడం అన్యాయమని వారంతా వాపోతున్నారు. తమకు తల్లితండ్రిలేని దుస్తితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. పలు మండలాల్లో గురువారం వినతి పత్రాలను ఎనర్జీ అసిటెంట్లు ఇచ్చారని, తమ వద్ద వారు జాయిన్ కాకపోవడం, వారు ఎటువంటి పత్రాలు సమర్పించక పోవడంతో తాము ఎస్ ఆర్ లు ఓపెన్ చేయలేదని, వారికి మిగిలిన సచివాలయ ఉద్యోగుల వలే ఇతర బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, వారికి సి ఎఫ్ ఎం ఎస్ ఐడి లు ప్రారంభం కాలేదని సీతానగరం,పార్వతీపురం,సాలూరు, బలిజిపేట ఎంపిడిఒలు తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వారివి న్యాయము జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని ఎనర్జీ అసిస్టెంట్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

పలుగ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం: నియోజక వర్గంలో బాబు ష్యూరిటి- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహించాలని టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర కోరుతున్నారు.మూడు మండలాల పరిధిలో,పురపాలక సంఘంలో లక్ష్యాలు నెరవేర్చేందుకు టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు దృష్టి సారించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. కార్యక్రమంలో బోను దేవీచంద్రమౌళి, గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, బోను,దేవిచంద్రమౌళి,రౌతు వేణుగోపాల నాయుడు, బొమ్మినాయిని లక్ష్మణ,బుడితి శ్రీను, శ్రీరాములు, సబ్బాన శ్రీను, కొట్నాన రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం మండలంలోని పెదభోగిలి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి విజయ్ చంద్ర తెలిపారు.

పీవీటీజీ సర్వేను సద్వినియోగపరచుకోండి : పీఓ

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల పి వి టి జి లు అందరూ పి యం జన్మాన్ పథకం కింద చేపడుతున్న పీవీటీజీ సర్వేను వినియోగించుకోవాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఎం జన్మన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం గృహాలను మంజూరుచేస్తుందని, అందుకు సంబంధించిన సర్వేను గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని, కావున ఇంతకుముందు గృహాలు మంజూరు కానీ వారు, ప్రస్తుతం పూరిళ్లలో నివాసం ఉంటున్నవారు తప్పనిసరిగా ఈ పీవీటీజీ సర్వే చేయించుకోవాలని తెలిపారు.

PARVATHIPURAM MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

S.No.	NIT .No.	No. of Grant	Total Estimate Amount
1.	Tender No.12/2023-24		
	Tender ID-684142	GGMP Grams	Rs. 5.70 Lakhs
	Tender ID-684143	GGMP Grams	Rs. 9.05 Lakhs
	Tender ID-704922	General Fund	Rs. 5.00 Lakhs
		Total:	Rs. 18.75 Lakhs

For further details visit : For all details visit site www.apeprocurement.gov.in

Sd/- J. Rama Appalanaidu
Commissioner,
Parvathipuram Municipality

అంగన్వాడీల సమస్యలు పోస్ట్‌కార్డుల ద్వారా సీఎం దృష్టికి

విశాలాంధ్ర-బెలగాం: అంగన్వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ లీడర్స్ మద్రాపు అలివేలు, సాలూరు గౌరీమణి ఆధ్వర్యంలో గురువారం సమ్మె శిబిరం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పోస్ట్ కార్డులు వ్రాసి పోస్ట్ చేసారు. పార్వతీపురం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు 17వ రోజు సమ్మెలో భాగంగా పోస్ట్ కార్డుపై మా సమస్యలు పరిష్కరించాలని, రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని, యాప్ల పేరుతో పని భారాన్ని రద్దు చేయాలని, సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ పాటించాలని, ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుపై ఉత్తరాలు వ్రాసారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, యుటిఎఫ్ జిల్లా నాయకులు మురళీమోహన్, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు దావాల రమణారావు, యమ్మల మన్మధరావు, కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఎపి గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ జెఎసి జిల్లా కన్వీనర్ బివి రమణ, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు కె. రాజేశ్వరి, ఎం. గౌరీ, బి. శాంతి అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అండదండలతో ఇసుక అక్రమ రవాణా...!

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర-గజపతినగరం : ఎమ్మెల్యే అప్పల నరసయ్య అండదండలతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గురువారం గజపతినగరం మండలం లోని ఎస్ లింగాలవలస గ్రామం వద్ద ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్నారు జెసిబి ట్రాక్టర్ ద్వారా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా తో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని అన్నారు జిల్లా అధికారులు రెవెన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు కన్నెత్తి కూడా చూడలేదన్నారు ఆయా ప్రాంతాల నాయకులు ఇసుక అక్రమ రవాణా ద్వారా లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుని అధికారులకు పొట్ట చెబుతున్నారని నాయకులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుందని అన్నారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వినూత్నరీతిలో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-గజపతినగరం: సమస్యలు పరిష్క రించాలని కోరుతూ ఉరివేసుకొన్నట్టు అంగన్వాడి లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు .గురువారం అంగన్వాడి వర్కర్లు ఆయాలు నిరసన 17వ రోజుకు చేరుకుంది సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఈ లక్ష్మీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వం చొరవ చూపకపోవడం దారుణం అన్నారు అంగన్వాడీలు యూనిఫామ్ చీరలు వేసుకొని నిరసన తెలిపారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా మార్చాలని డిమాండ్ చేస్తున్నామని లేని ఎడల పోరాటం ఉధృతం చేస్తామన్నారు మరియు అంగన్వాడీల ఇరవై అధిక సర్వేలో భాగంగా ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమంలో నెల్లూరు జిల్లాకు చెందిన అంగన్వాడీ టీచర్ వనమ్మ గుండెపోటుతో చనిపోయిన కారణంగా ఆమె మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం సుభాషిని పి జ్యోతి డి నాగమణి రమణమ్మ సన్యాసమ్మ రాములమ్మ నారాయణమ్మ జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా సాగుతున్న ఆడుదాం ఆంధ్రా ఆటలు

క్రీడల్లో పాల్గొంటున్న యువతీ యువకులు

క్రీడల నిర్వహణలో పిఈటీలు సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని అన్ని సచివా లయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. స్థానిక ఎంపిడిఓ పట్నాయక్ ఈ ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను పర్యవేక్షిస్తుండగా ఆయా సచివాలయాల పంచా యతీ కార్య దర్శులు, సిబ్బంది తమవంతు సహకారం అందిస్తున్నారు. అలాగే బల్లంకి, బానాది సచివాలయంల పరిధిలో కబడ్డీ, వాలీ బాల్, బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడా పోటీలను బల్లంకిలో గల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. ఉత్సాహంగా సాగుతున్న ఈ క్రీడా పోటీల నిర్వహణలో బల్లంకి, బానాది గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మూర్తి, ప్రభుదాస్, సచివాలయాల సిబ్బంది, ఆయా గ్రామాల వాలంటీర్లు సహాయ సహకారాలు అందించారు.

ఉపాధి హామీ పథకంపై మహిళా మేట్లతో శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-మక్కువ: పార్వతీపురం మక్కువ మండలంలో ఉపాధి హామీ పథకంపై మహిళా మేట్లతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల మక్కువ పరిషత్ కార్యాల యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మావుడి శ్రీనివాసునాయుడు మండల వైసీపీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు పాల్గొన్నారు. మండలంలో 21 పంచాయతీల పరిధిలో సుమారు 297 మంది మేటీలతో ఈ కార్యక్రమం నిర్వహించాము. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రజలు వినియోగించుకునేలా ప్రజల్లో చైతన్యం తేవాలని, ప్రభుత్వం అందించే సరాసరి వేతనం అందరూ పొందేలా పనులు చేయించాలని జెడ్పీటీసీ తెలియజేశారు. ఈఓపీఆర్‌డీ దేవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేట్‌లు శిక్షణ తరగతులు ఉపయోగించుకోవాలి :

ఎంపీపీ శెట్టి

విశాలాంధ్ర-కొమరాడ: మేట్‌లు శిక్షణ తరగతులు ఉపయోగించుకోవాలి ఎంపీపీ శెట్టి శ్యామల మంగళవారం నుండి మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు శిక్షణా తరగతులు ఎంపీపీ శెట్టి శ్యామల ప్రారంభించారు ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు తెలిపిన వివరాలు ప్రకారం వివరాలు ప్రకారం మండలంలో మొత్తం మేట్ సంఖ్య 324 ఉండగా మొదటి రోజు 13 పంచాయతీలో ఉన్న 124 మేట్ కు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని రెండో రోజు మిగిలిన పంచాయతీలకు మేట్‌కు ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పిటిసి సభ్యురాలు ద్వారపు రెడ్డి లక్ష్మీ మాట్లాడుతూ మేట్ శిక్షణ తరగతుల వల్ల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులు గురించి తెలుసుకొని శిక్షణ వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవాలని అన్నారు శిక్షణ తరగతులు నేర్చుకున్న విషయాల్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏ ఒక్క వేతన దారుడు కూడా నష్టపోకుండా చూడవలసిన బాధ్యత మేట్ పై ఉందన్నారు అలాగే పనిలో జాగ్రత్త కూలి హక్కులు తెలపవలసిన బాధ్యత మేట్ పైనే ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన వైసిపి సీనియర్ నాయకులు శెట్టి మధుసూదన్ రావు ఏపీవో బాలకృష్ణ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర ...

విశాలాంధ్ర-భోగాపురం: క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని బయటకు తీయడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేక అధికారి సుధారాణి అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గూడెపువలస, బైరెడ్డిపాలెం, చేపలకంచేరు సచివాలయాలకు సంబంధించి దల్లిపేట మైదానంలో జరుగుతున్నఆటల పోటీలును పర్యవేక్షించి వీక్షించారు. ఈ క్రీడల పోటీల ద్వారా ప్రతిభను గుర్తించి, క్రీడా కారులను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు ఈ కార్యక్రమం ఎంపీడీఓ అప్పలనాయుడు , దల్లి శ్రీనివాసరావు, కొయ్య లక్ష్మణ్ , సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు

జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: మాజీ సైనికులు& వితంతు మాజీ సైనికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కొరకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి అధ్యక్షతన జిల్లా సైనిక బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో మాజీ సైనికుల సంక్షేమం కొరకు జిల్లా సైనిక బోర్డు పలు ప్రతిపాదనలు చేసిందని వాటిలో మాజీ సైనికుల సంఘ కార్యాలయం నిమిత్తం భూమి మంజూరు, మాజీ సైనికులకు మరియు వితంతు మాజీ సైనికులకు 250/175 చ.గ ఇండ్ల స్థలం ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ కేటాయింపు, త్రివిధ దళాలలో విధి నిర్వహణలో మరణించిన సైనికుల భార్యలకు మరియు వారి ఆధారితులకు ఉద్యోగ నియామకాల్లో ప్రాదాన్యత మరియు ప్రభుత్వ అధీనంలో గల షాపుల కేటాయింపులో ప్రాధాన్యత, మాజీ సైనికులకు మరియు వితంతు మాజీ సైనికులకు తెల్ల రేషన్ కార్డుల మంజురు కొరకు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ సైనికులకు ప్రత్యేక పిర్యాదుల విభాగం ఏర్పాటు చేయుట, మాజీ సైనికులకు కేటాయించిన 2% రోస్టర్ రిజర్వేషన్ (హారిజంటల్) అన్ని ప్రభుత్వ శాఖలలో అమలు జరుపుట మరియు మాజీ సైనికులకు 5.ఎకరాల భూమిని కేటాయించుట మొదలైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమము కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సైనిక బోర్డు అనేక పథకములను మరియు సంక్షేమ కార్యక్రమములను అమలు చేస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి ఉపకారవేతనం పథకం ద్వారా మాజీ సైనికులు, వితంతు మాజీ సైనికుల పిల్లలకు అమ్మాయికి రూ.36,000/- లు చొప్పున అబ్బాయికి రూ. 30,000/- లు చొప్పున అందించడము జరుగుతుందని అందుకు గాను ధరఖాస్తు చేసుకొనుటకు తేది 01-01-2024 నుండి తేది 05-01-2024 వరకు గడువును పొడిగించడం జరిగినదని ఈ రాయితీలను అందరు వినియోగించుకోవాలని తెలిపారు. పదవీవిరమణ పొందిన మాజీ సైనికులకు వారి అర్హతను బట్టి మరియు లభ్యతను బట్టి ప్రభుత్వ భూమిని ఉచితముగా ఇచ్చుచున్నదని, రెండవ ప్రపంచ యుద్ధ సమయములో పనిచేసి ఎటువంటి పించను పొందని మాజీ సైనికులకు మరియు వితంతు మాజీ సైనికులకు రూ.5,000/- లు ఆర్థిక సహాయము అందించు చున్నదని తెలిపారు. మాజీ సైనికుల పిల్లలకు ఒకటవ తరగతి నుండి రూ.12,000/- లు స్కాలర్ షిప్ ను మంజూరు చేయుచున్నారని మరియు అమ్మాయి పెండ్లికి రూ.50,000/- లు మంజూరు చేస్తున్నారు. ఎటువంటి ఆదాయము లేని వృద్ధులకు (మాజీ సైనికులు మరియు వితంతు మాజీ సైనికులు) ఆర్థిక సహాయము, మాజీ సైనికులకు, వారి భార్యకు లేదా వితంతు మాజీ సైనికులకు మునిసిపాలిటిలో గాని, గ్రామములో గాని సొంత ఇల్లు ఉంటే ఒక ఇంటికి ఇంటి పన్ను మాఫీ కలదని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ మరియు వారి పిల్లలకు ఇంజనీరింగు, మెడిసిన్, ఎం బి ఎ, బి.ఇడి., మొదలగు కోర్సులలో రిజర్వేషన్ సదుపాయాలు కల్పించడం జరుగు తుందన్నారు. ఈ సమవేశంలో చైర్మన్ రిటైర్డ్ కల్నల్ శ్రీరాములు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం .వి. కరుణాకర్, జిల్లా సైనిక బోర్డు సభ్యులు కోరాడ నారాయణ, బోటు రామకృష్ణ, వి. కృష్ణ, వెలగ రామరావు పాల్గొన్నారు.

రామారాయుడు రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని ప్రధాన రహదారి అయిన రామారాయుడు రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి గురువారం శంకుస్థాపన చేశారు. గతంలో ఇరువైపులా రోడ్డు ఉన్న రామారాయుడు రహదారికి ఈ మధ్యన ఒకవైపున రహదారి నిర్మాణాన్ని చేపట్టిగా, ఈరోజు మరోవైపు ఉన్న రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. బుద్ధుడు విగ్రహం నుండి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వరకు ఉన్న రహదారిని నూతనంగా నిర్మించనున్నారు. కోటి 70 లక్షల రూపాయల ఎస్ కేప్ నిధులతో రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కాపుగంటి ప్రకాష్ తదితరులు మాట్లాడుతూ నగరానికి వ్యాపార కూడలిగా ఉన్న రామారాయుడు రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక కృషి చేయడం అభినందనీయమన్నారు. గతంలో రహదారి నిర్మాణానికి నోచుకోక ప్రజలు, వ్యాపారస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ఆ పరిస్థితుల నుండి బయటపడే విధంగా ఈమధ్య ఒక వైపున రాదారని నిర్మించగా ఈరోజు మరోవైపు రహదారిని ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించడం సంతోష దాయకమన్నారు. శాసనసభ్యులుగా నగరానికి ఎంత అభివృద్ధి చేయాలో అంతకన్నా ఎక్కువగాచేసి చూపించిన ఘనత కోలగట్లకే దక్కుతుం దన్నారు. మరోసారి ఆయనను గెలిపించినట్లయితే నగరం రూపురేఖలే పూర్తిగా మారిపోతాయన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు,గవర కార్పొరేషన్ డైరెక్టర్ రుక్మిణి, వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదారి శెట్టి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొను(గోల్ మాల్)కేంద్రం!

- నిబంధనలు ఎక్కువ-కొనుగోలు తక్కువ

- దళారులకు తరలిపోతున్న రైతుల ధాన్యం

- రైతులకు సహకరించని అధికారులు మిల్లర్లు

విశాలాంధ్ర-వేపాడ: ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు సంబంధించి నిబంధనలు ఎక్కువై కొనుగోలు బాగా తగ్గిపోయింది. మండల రైతాంగం తమ ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా మిల్లర్లకు అమ్మడానికి ఆసక్తి కనబరిచినప్పటికి నిబంధనల పేరిట అధికారులు మిల్లర్లు సరైన రీతిలో సహకారం అందించక పోవడంతో రైతులు విసుగుచెందుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం మద్దతు ధర ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఇటు అధికారులు అటు మిల్లర్లు సహకార లోపంతో ధాన్యాన్ని మిల్లర్లకు అమ్మడానికి విముఖత చూపిస్తున్నారు.పండించిన ధాన్యానికి సంబంధిం చిన భూమి పేపర్లు కావాలని అడగడం, ట్రక్ కు సరిపడా ధాన్యం ఉండా లనడం, గోనె సంచులు సరిగా సరఫరా చేయలేకపోవడం వంటి అనేక సమస్యలు రైతులకు అడ్డంకిగా మారాయి. దాంతో ఇటువంటి సమస్య లను ఎదుర్కోలేక రైతులు తమ దృష్టిని దళారీల వైపు దృష్టి సారిస్తున్నారు. అలాగే ప్రభుత్వం దాన్యం కొను గోలు కేంద్రం ద్వారా రైతులు ధాన్యం క్వింటాకి 5 నుండి 6 కేజీలకు పైగా మొగ్గుగా తూచుకు న్నప్ప టికీ, ట్రక్కు సీటు, ధాన్యం రవాణా, ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ పేరుతో రైతులకే చెప్పడంతో చేసేదిలేక దగా పడిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన ధర కంటే రూ.500లు దళారీల మిల్లుల రేటు తగ్గినా ఎటువంటి సమస్యలు ఎదుర్కోవలసిన అవసరం లేకపోవడంతో దళారి వ్యక్తులకు ధాన్యం అమ్మి సొమ్ము చేసుకునే విధంగా అడుగులు వేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలులో (గోల్ మాల్) లేకుండా చూడగలిగితేనే రైతులకు న్యాయం చేసే అవకాశం ఉంటుందని అధికారులను మిల్లర్లను వేడుకుంటున్నారు. కాగా సచివా లయంలో రైతు భరోసా కేంద్రం గ్రామ వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు ధాన్యం కొనుగోలులో రైతులకు చేతివాటం చూపిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వీటిపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి

ఘనంగా నానమ్మపేరంటాలు తల్లి పండుగ

బేబీనాయన, విజయ్‌చంద్ర, బొబ్బిలి చిరంజీవులు

విశాలాంధ్ర, సీతానగరం:మండల కేంద్రంలోని పెదభోగిలి గ్రామంలోగల కొమ్మినేనివారి ఆరాధదైవం శ్రీశ్రీశ్రీ నానమ్మపేరంటాలు తల్లిపండుగ గురువారంనాడు ఘనంగా జరిగింది. గుడిపునర్నిర్మాణం, ఆధునీకరణను చేయడంతో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనగా మేలతాళాలతో, భక్తిశ్రద్ధలతో పూజించి స్వామివారి తీర్థప్రసాదాలు పంచి పెట్టారు. ఈకార్యక్రమంలో కొమ్మినేని లక్ష్మినాగేశ్వరి,మదమంచి రవీంద్ర- పద్మశారాణి, సావా శ్రీనివాసరావు- అనురాధలతోపాటు కొమ్మినేని, దామినేనికుటుంబాలకు చెందిన మహిళలు,గూడెం,సీతానగరం, పెదబోగిలికు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా అమ్మవారిని బొబ్బిలి యువరాజు, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బేబీనాయన, మాజీఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, పార్వతీపురం నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్రలు దర్శించుకున్నారు. గుడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో వారితోపాటు సీతానగరం, పార్వతీపురం మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం వారంతా కొమ్మినేని లక్ష్మినాగేశ్వరి ఇంటి వద్దకు చేరుకొని డాక్టరు హర్ష-డాక్టరు త్రిశాలి దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమం పూర్తయ్యాక చాలాసమయం వారంతో నియోజక వర్గంలో ఇటీవలకాలంలో జరుగుతున్న పరిణామాలుగూర్చి చర్చించారు. టీడీపి బలోపేతం, చేర్పులు గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో సాల హరి గోపాల్, డి.భానుప్రసాద్, రౌతు వేణుగోపాల నాయుడు, గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, బోను దేవీచంద్రమౌళి, తేరేజమ్మగరికయ్య, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, సూర్యనారాయణ, భాస్కరరావు, వెంకటనాయుడు, పారి నాయుడు, గౌరునాయుడు, తేలు శేఖర్, గుంపస్వామి,రమేష్,సింహాచలం, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో కూడా జిల్లా అథ్లెట్లు రాణించాలి : ఎమ్మెల్సీ రఘురాజు

- రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో 42 పతకాలు సాధించిన జిల్లా అథ్లెట్లు

విశాలాంధ్ర శృంగవరపుకోట : రాష్ట్రస్థాయి పోటీల్లో 42 పతకాలు సాధించిన జిల్లా అథ్లెట్లు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి 43వ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు ఈనెల 24, 25 తేదీలలో ప్రకాశం జిల్లా రామయ్యపట్నంలో జరిగాయి. ఈ పోటీలలో విజయనగరం జిల్లాకు చెందిన 13 మంది మాస్టర్ అథ్లెట్స్ 21 బంగారు, 15 రజిత, 6 కాంస్యం, మొత్తం 42 పతకాలు సాధించి విజయ పతాకం ఎగురవేసారు. ఎస్.కోట మండలంలోని బొడ్డవరలో జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుని పతకాలు సాధించిన జిల్లా అథ్లెట్లు గురువారం మర్యాద పూర్వకంగా కలవగా ఆయన అభినం దించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడు తూ రాబోయే కాలంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని మరిన్ని పతకాలు సాధించి మన జిల్లాకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, ఈ దిశగా సాధన చేయాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ సంఘం కార్యదర్శి ల్ మలిరెడ్డి కృష్ణ, సీనియర్ క్రీడాకారులు అల్తి త్రినాధరావు, మజ్జి శంకర్రావు, షటిల్ బ్యాట్మెంటన్ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజల భవిష్యత్తుకు బాబు గ్యారంటీ

టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణ

విశాలాంధ్ర-పాచిపెంట: రాబోయే రోజుల్లో ప్రజలు భవిష్యత్తుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్యారంటీ అనే కార్యక్రమం పాచిపెంట మండలంలో రాయి గుడ్డి వలస పంచాయతీలో , పనుకువలస, సరాయవలస, భీమన్నదొర వలస, నంద గిరిజన గ్రామాల్లో గురువారం నిర్వహించారు. కార్యక్రమం సాలూరు దేశం పార్టీ ఇంచార్జి పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజనులు వచ్చి కరెంట్ బిల్లులు, గ్యాస్ రెట్లు, నిత్యావసర వస్తువుల రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని రోజు కూలీ చేసుకొనే మాకు ఎలా బ్రతకాలో తెలియటం లేదని చెప్పుకున్నారు. కొంతమంది గిరిజన మహిళలు, వృద్ధులు వచ్చి మాకు అమ్మవడి రాలేదని, పింఛన్లు లేవని,గర్భిణీ స్త్రీలకు వైటిసి ద్వారా మెరుగైన వైద్యం , పౌష్టిక ఆహారం అందించి తల్లి,బిడ్డలను క్షేమంగా ఇంటికి పంపించేవారని టీడీపీ ప్రభుత్వంలో చాలా పథకాలు గిరిగోరు ముద్దలు, సంక్రాంతి కానుకలు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీతో వాహనాలు, వడ్డీలేని రుణాలు మొదలగునవి ఇచ్చేవారని వారన్నారు. ఇప్పుడు అలాంటివి ఏమీ రావటం లేదని వారు తెలిపారు. రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువు లు అందరికీ అందుబాటు ధరలలో వుంటాయని, లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని సంధ్యారాణి గిరిజనులకు హామీ ఇచ్చారు. స ం ద,ా ్య ం ా ణ మాట్లాడుతూమహాశక్తి సంక్షేమ పథకాలలోభాగంగాఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 - ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు

తల్లికి వందనం : ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు

దీపం పథకం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం మహిళలకు ఉచిత ప్రయాణం: 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు యువగళం నిధి కింద నెలకు రూ.3000 అన్నదాత పథకం కిందఅన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేయడం జరుగుతుందని ఆమె గిరిజనులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండలం దేశం పార్టీ అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముఖి సూర్యనారాయణ కొరిపిల్లి సురేష్ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దండి జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం పేరిట పాలనలో నిర్వీర్యం

మాజీ ఎమ్మెల్యే డా. కే ఏ నాయుడు ఆరోపణ

విశాలాంధ్ర-గజపతినగరం: సీఎం జగన్మో హన్ రెడ్డి పాలలో నిర్వీర్యం చేశారని గజపతి నగరం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం డాక్టర్ కేఏ నాయుడు ఆరోపించారు గురు వారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూనియర్ డాక్టర్లు అంగన్వాడీలు మున్సిపల్ వర్కర్లు పోలీస్ సిబ్బంది ఎస్ఎస్సి టీచర్లు ఆర్టీసీ కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు అధికారంలోకి రాగానే సంక్షేమం చేస్తానని 57 నెలల పాలల్లో జగన్మోహన్ రెడ్డి కనీస హామీలు చేయలేదని రాష్ట్ర మొత్తం అంటున్నారని అన్నారు గత 15 రోజులుగా అంగన్వాడీలు రోడ్డున పడితే ఇప్పటికే ఏమీ చేయలేకపోయారని పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఒకవైపు సంక్షేమం అని చెప్పి నిర్వీర్యం చేశారన్నారు ఏమి అభివృద్ధి చేశారు ఎమ్మెల్యేగా అప్పల నరసయ్య అని అన్నారు మారడికాయ కొట్టిన చందంగా మేము ఇచ్చిన నిధులే ఖర్చు చేశారని అన్నారు ఆయన వ్యాపారాలు క్రషర్లకు రోడ్లు వేసుకున్నారని ఇది ఎకరాలకు పైగా డి పట్టా భూములు కొనుగోలు చేశారని వాపోయారు రైతులు కోసం చూస్తే రైతులు గుగ్గోలు పెడుతున్నారని ఆరు కేజీలు ఎక్స్ట్రా ధాన్యం తీసుకుంటున్నారని ఆర్బిఐ అంటే అప్పల నరసయ్య కు ఆదాయాన్ని ఇచ్చే భరోసా కేంద్రాలని విమర్శించారు గజపతినగరంలో డిగ్రీ కళాశాల మా హయాంలో మంజూరు చేస్తే ప్రస్తుతం ఇప్పటికీ అధ్యాపకుల కొరత ఉందని అన్నారు ఇక మేము చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు టిడిపి ప్రభుత్వం న్యాయం చేసే వరకు పోరాడుతోందని మరల అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సీఎం గా బాధ్యతలు చేపట్టి ప్రజల కోర్కెలు తీరుస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పివివి గోపాల రాజు వేమలి చైతన్య బాబు గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మనాయుడు గోవిందరావు మిత్తి రెడ్డి వెంకట్ రమణ వివి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు:

నూతన రైతుభరోసా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులకు ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొను గోలు వంటి తదితర సేవలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని 2024 లో జరుగు ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మరల ముఖ్యమంత్రి ని చేయడానికి అన్ని వర్గాల ప్రజలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి అండగా ఉండాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం మండలంలోని పారాది గ్రామంలో 23.94 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం నిధులు సుమారు 20 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్డును ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంకిలి శాంత కుమారి, సర్పంచ్ ప్రతినిధి ఉత్తరవల్లి ధనంజయ,ఎంపీటీసీ అల్లాడ ఉమ,మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఉత్తరవల్లి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, మండల యువజన విభాగ అధ్యక్షుడు నేమాపు వెంకటేష్, వైసీపీ నాయకులు అల్లాడ నగేష్ కుమార్, కనిమేరక సత్యం,తదితరులు పాల్గొన్నారు.

పొర్లు దండాలతో అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర-జామి: తమ సమస్యలను పరిష్కరిం చాలని సమ్మె చేస్తున్న అంగన్ వాడీలు రోజుకో వింగా వినూత్న రీతిలో తమ నిరసనలను తెలియజేస్తున్నారు. ముఖ్య మంత్రి జగన్ తమ గోడు వినాలని, తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతీ శాఖకు సంభందించిన పనులు అమలు చేయడంలో తాము కీలకంగా ఉన్న విషయాన్ని గుర్తించాలని కోరారు. తమ నిరసనలో భాగంగా గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షా శిభిరం వద్ద అంగన్‌వాడీలు పొర్లు దండాలు పెట్టారు. జగనన్న మాగోడు వినవయ్యా అంటూ నినాదాలు చేసారు. ఈఆందోళనా కార్యక్రమంలో యూనియన్ నేతలు కనకమహాలక్ష్మి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు అందజేత

విశాలాంధ్ర-సీతానగరం: సిఎం జగన్మోహన్రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంను 25లక్షల రూపాయలకు పెంచడంతో కొత్తగా వచ్చిన డాక్టరు వైఎస్సార్ హెల్త్ కార్డులను గురువారం పెదభోగిలి గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మలుచేతుల మీదుగా పంపిణీ చేశారు.గ్రామాల్లోని లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఇంజినీరింగ్ సహాయ కులు లక్ష్యాలను పూర్తిచేయాలి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సచివాలయాల ఇంజినీరింగు సహాయకులు సక్రమంగా పనిచే యాలని ఎంపిడిఒ ప్రసాద్ తెలిపారు. సచివాలయం భవన నిర్మానాలు, గృహనిర్మాణ, వ్యక్తిగత మరుగుదొడ్ల తదితర అంశాలపై సమావేశాన్ని నిర్వహించి చర్చించారు. లక్ష్యాలు సాధించకపోతే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈసమావేశంలో గృహ నిర్మాణ శాఖ జేఈ జానకీరాం, హౌసింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ప్రజల పాలిట నూతన భూహక్కు చట్టం యమపాశం కాబోతోంది

- మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో అమల్లోకి తెచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, 2022 (ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల చట్టం, 2022) ప్రజల పాలిట యమపాశం కాబోతుందని, ప్రజలారా దీన్నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. ఎస్.కోటలోని అన్న క్యాంటీన్ వద్ద మాజీ ఎమ్మెల్యే లలితకుమారి గురువారం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవిన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఇక ముందు మూతపడబోతున్నాయని హెచ్చరించారు. పైన తెలిపిన చట్టం ప్రకారం భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి నియమితమైన తరువాత ప్రజల తాలూకు స్థిరాస్తులన్నీ అట్టి టీఆర్ఓ పరిధిలోకి పోతాయని తెలిపారు. మీ అమ్మాయికి మీరు పొలం ఇస్తూ దానపట్టా దస్తావేజు వ్రాయించాలంటే టీఆర్ఓ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పారు. మీ అవసరాలకి మీ ఆస్తి అమ్ముకోవాలంటే టీఆర్ఓ అనుమతి కావాలి. మీరు బాకీ రాబట్టుకోవడానికి కోర్టు నుంచి తనఖా డిక్రీ పొందితే దాన్ని టీఆర్ఓ దగ్గర తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని వెల్లడించారు. సదరు డిక్రీని అమలుపరచమని కోర్టుకు వెళ్లాలంటే టీఆర్ఓ నిరభ్యంతర పత్రం ఇవ్వాలి. మీరు స్థిరాస్తి కొనుక్కుంటే రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత దాన్ని టీఆర్ఓ దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలి. మీ ఆస్తికి సంబంధించి టీఆర్ఓ చేసినదే తుది నిర్ణయం. దానిని మీరు సాధారణ సివిల్ కోర్టులలో సవాలు చేయడం కుదరదు. మీ ఆస్తిని గాని టీఆర్ఓ ఎట్టి పరిస్థితులలోనైనా తన వద్దనున్న వివాదాల నమోదు రిజిష్టర్లో కనుక చేర్చినట్లైతే సదరు చేరికను మీరు హై కోర్టులో తప్ప క్రింది కోర్టులలో సవాలు చేయడానికి వీలుకాదని గుర్తు చేశారు. రిజిస్ట్రేషన్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు అందరూ కలిసి లక్ష మందికి పైగా చేయలేని పనుల్ని ్రప బ ్ ు ు అ్వ ం నియమించబోయే ఏ మాత్రం న్యాయ పరిజ్ఞానం లేని ఐదు లేక ఆరు వందలమంది టీఆర్ఓలు చక్కబెట్టగలరనుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. ఇదెలా అంటే రోగులు ఎక్కువయ్యారని ఆసుపత్రులన్నింటిని మూసేసి పసర మందులిచ్చే, తాయత్తులుకట్టే నాటు వైద్యుల దగ్గరికి రోగాన్ని నయం చేయించడానికి పంపించినట్టవుతుంది. కంటి ముందున్నది పెను ఉపద్రవమని హెచ్చరించారు. ప్రజలు, న్యాయవాదులు ఇలా అన్ని వర్గాలు కలిసి ఉద్యమిద్దామని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు జి.ఎస్.నైసు, పట్టణ అధ్యక్షులు

ఆరోగ్యం పై అవగాహనతో వ్యాధులు దూరం

జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆరోగ్యం పై అవగాహన ద్వారా పలు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని జిల్లా హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. గురువారం పార్వతీపురం పట్టణంలో వాసవీ జూనియర్ కళాశాల, గాయత్రీ డిగ్రీ కళాశాలల్లో కరస్పాండెంట్ పివికె మణికుమార్, ప్రిన్సిపాల్ ఎంవిఎస్ శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జగన్మోహనరావు విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలను వివరించి అవగాహన కల్పించారు. ఆరోగ్యానికి రోగ నిరోధక శక్తి ప్రామాణికమని, కరోనా వంటి వ్యాధులు ఎదుర్కోడంలో ఇది చాలా ఆవశ్యకమని, పౌష్టికాహారం తీసుకుంటూ, ప్రతీ రోజూ తగినంత శారీరక శ్రమ ఉన్నవాళ్లకి రోగనిరోధక వ్యవస్థ బాగుంటుందని అన్నారు. అదేవిధంగా రక్తహీనత వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు వివరిస్తూ కొద్దిపాటి శ్రమకే ఆయాసం రావడం, ఆకలి మందగించటం, కీళ్ల కండరాలు నొప్పులు, చర్మం పాలిపాయినట్లు ఉండటం ఉంటాయని, వీటి నివారణకు క్రమం తప్పకుండా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయాలని, ఐరన్ లభ్యత ఉండే ఆహార పదార్థాలైన మరియు అందుబాటులో ఉన్నవి బెల్లంతో చేసినవి, ఖర్జూరం, ఆకు కూరలు, గ్రుడ్డు మొదలగునవి తీసుకోవాలన్నారు. సీజనల్ గా వచ్చే వ్యాదుల గురించి ఆయన వివరిస్తూ శీతాకాలంలో శ్వాస సంబంధమైన వ్యాదులు సోకే అవకాశం ఉన్నందున తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ, జన సమూహాల్లో ఉండేటప్పుడు మాస్క్ ధరించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని తద్వారా చర్మ వ్యాధులు రాకుండా ఉంటాయని, ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలపై అవగాహన కల్పిస్తూ, వాటిని ఏ విధంగా దూరం చేసుకోవాలో వివరించారు. అనంతరం డాక్టర్ జగన్మోహనరావు విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్య విషయమై వారడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు బి. పుష్ప, జయగౌడ్, కళాశాల ఏఓలు, అధ్యాపకులు వంగలి దాలినాయుడు, శ్రీనివాసరావు, వెంకటరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంఈఓ సత్యనారాయణకి ఘన సన్మానం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండల విద్యా శాఖాధికారిగా పనిచేసి ప్రస్తుతం మక్కువ మండల విద్యాశాఖాధికారిగా బదిలీపై వెళ్లిన పెంట సత్యనారాయణకు శృంగవరపు కోట మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. ప్రస్తుత మండల విద్యా శాఖాధికారి బి.నర్సింగరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఎంఈఓ నర్సింగరావు మాట్లాడుతూ సత్యనారాయణ మాస్టారు మంచి క్రమ శిక్షణ, నిబద్ధత కలిగిన శాంత స్వభావి అని, ఆయన పని చేసిన పది నెలల్లో పది సంవత్సరాల అనుబంధం సంపాదించారని గుర్తు చేశారు. ఇంతటి గౌరవం కొంతమందికే సాధ్యమని, ఆయనను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో పని చేస్తానని స్పష్టం చేశారు. మండల విద్యా శాఖాధికారి-2 పి.జి.లక్ష్మీ మాట్లాడుతూ పనిచేసిన కొద్ది రోజుల్లోనే సత్యనారాయణ మాస్టారి నుండి సమస్యల పట్ల అవగాహన, సమస్యలను అందరి సహకారంతో ఎలా పరిష్కరించాలో ఆయన నుండి నేర్చుకోవచ్చని తెలియజేసారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర రావు మాట్లాడుతూ మండల విద్యా శాఖాధికారిగా మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కూడా పనిచేసి పాఠశాల పాఠశాల అభివృద్ధికి ఆయన ఉన్న అతి కొద్ది సమయంలో గతంలో ఎన్నడూ లేని ప్రగతి సాధించారని తెలిపారు. బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని టీ.విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయ వృత్తికి ఆయన ఆదర్శ ప్రాయులు అని కొనియాడారు. సత్యనారాయణ మాస్టారు మండల విద్యాభివృద్ధికి మాత్రమే కాకుండా ఉపాధ్యాయుల సర్వీసు పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేస్తూ సోదర భావంతో సూచనలు సలహాలు ఇచ్చేవారని, వారి సేవలు మరువ లేనివని ఉపాధ్యాయ సంఘ నేతలు కొనియాడారు. సన్మాన గ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ తన సర్వీస్ కాలం మొత్తంలో ఇక్కడ పనిచేసిన పది నెలల కాలం ప్రత్యేకమని, ఇక్కడి ప్రజలు, ఉపాధ్యాయులు తనను ఎంతో ఆదరించి, తన సూచనలు పాటించి తనను ఒక కుటుంబ సభ్యుని వలే ఆదరించారని తెలిపారు. వీరి ఆప్యాయత ఆదరణ, అనురాగం మరువ లేనని కొంచెం ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఎంఈఓ సత్యనారాయణను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో

2 రోజులు పాటు మెగా జాబ్ మేళా ప్రారంభం

విశాలాంధ్ర - భోగాపురం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా ప్రారంభమైంది. ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సహకారముతో 35 ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైసిపి ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి జాబ్ మేళా ప్రారంభించారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 2500 ఉద్యోగ అవకాశములు ఉన్నాయని వాటిని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వై.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రములో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సహకారముతో ఇటువంటి ఉద్యగ మేళాలను నిర్వహిస్తున్నారు. జోనల్ డెవలప్మెంట్ కమీషనర్ ముప్పల శ్రీనివాసరావు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు లిఖిత, మౌఖిక పరీక్షలు, బృందచర్చలు ద్వారా పారదర్శకంగా ఎంపిక జరుగుతుంది. ఇటువంటి మరిన్నో అవకాశములను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేళాకు హాజరైన కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని యువతి, యువకులును ఉద్దేశించి ఉపదేశించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. చంద్రశేఖర్, ప్లేసెమెంట్ అధికారులు శ్రీనివాసరావు, రూప్ సుందర్, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవింద రావు, డైరెక్టర్ రాఘవ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, భోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని

సీఎం జగన్మోహన్ రెడ్డికి పోస్ట్ కార్డులు వేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్.కోట మండలానికి చెందిన అంగన్వాడీలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గురువారం పోస్ట్ కార్డులను వేశారు. 17వ రోజు సమ్మెలో భాగంగా రాష్ట్ర యూని యన్ల పిలుపు మేరకు ఎస్.కోటలో దేవి జంక్షన్ నుండి మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తెలంగాణ కన్నా ఆదరణ ఇవ్వాలని సూచించారు. 2022 ఏప్రిల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు గ్రాట్యుటీ, సమాన పనికి సమాన వేతనం, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్పు చేసి మెయిన్ వర్కర్లకు ఇస్తున్న వేతనాన్ని మినీ వర్కర్లకు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని వర్కర్లకు హెల్పర్లకు వయోపరిమితి పెంచాలని, గ్రాట్యుటి ఐదు లక్షలు ఇవ్వాలని, అంగన్వాడీలు చేస్తున్న ఉద్యోగానికి భద్రత కల్పించాలని, అంగన్వాడీలకు కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ చెలికాని ముత్యాలు, సిఐటియు అనుబంధం అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ డి శ్యామల, డి.జయలక్ష్మి, ఏఐటీయూసీ అనుబంధ సంఘ ప్రాజెక్టు లీడర్స్ వి.మాణిక్యం, కే.సుశీల తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కూటోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం అన్నకుటోత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రావర్తి ప్రసాద్ మంత్రోచ్చానాలతో స్వామికి అష్టోత్తర శతనామావళి పూజలు నక్షత్ర హారతి కర్పూర హారతి పట్టు వస్త్రాలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా 25 కేజీలతో తయారు చేసిన పులిహార స్వామికి జిలేబీలు వంటలతో నివేదన నిర్వహించారు. వేపాడ, ఎస్.కోట మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు. గురువారం కావడంతో స్వామి వారు నిజరూప దర్శనంలో భక్తులు దర్శించుకున్నారు.

సీతంలో పెస్ట్ కంట్రోల్ మేనేజ్మెంట్ పై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో పెస్ట్ కంట్రోల్ మేనేజ్మెంట్పై ఎన్.ఐ.పి.హెచ్.ఎమ్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం డి.కె. ఎస్. గ్రూప్ ఆఫ్ కంపెనీ విశాఖ పట్నం వారిచే ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కె.మల్లారెడ్డి మాట్లాడుతూ కీటక నాశనలపై మరియు చెదపురుగులు నివారణ యొక్క ప్రత్యా మ్నాయ పద్ధతులు వివరించడం జరిగింది. డాక్టర్ పి.శక్తివేల్ మాట్లాడుతూ బొద్దింకలు, ఎలుకలు, నల్లులు నియంత్రణ పద్ధతులు మరియు శానిటైజేషన్ వంటి వాటిని విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కె.వినోద్ కుమార్, డి.ప్రకాష్ రావు, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిదేవమణి, సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి,జె.ఎస్. శైలజ విద్యార్థులు పాల్గొన్నారు

ఎస్ఐగా ఎంపికైన కానిస్టేబుల్ అజయ్ ను అభినందించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం వన్ టౌన్ పోలీసు స్టేషనులో కానిస్టేబులుగా పని చేస్తున్న సనపల అజయ్ కుమార్ ఇటీవల ఎస్ ఎల్ పి ఆర్ బి విడుదల చేసిన ఎస్ఐ నియామకాల్లో సివిల్ ఎస్ఐ గా జోన్ 1 ఓపెన్ కేటగిరీలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ - పోలీసుశాఖలో సివిల్ ఎస్ఐగా ఎంపికైన వన్ టౌన్ పోలీసు స్టేషను కానిస్టేబులు సనపల అజయ్ కష్టపడి మంచి ఫలితం సాధించారని అన్నారు. సాధించిన ఫలితంతో సంతృప్తి చెందకుండా మరింత ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ప్రయత్నం సాగించాలన్నారు. అనంతరం, అజయ్ ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. డీఎస్పీ ఆర్.గోవిందరావు, వన్ టౌన్ సిఐ బి వెంకటరావు, సిసిఎస్ సిఐ సత్యనారాయణ మరియు ఎస్ఐలు, సిబ్బంది అభినందించి, పుష్ప గుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు భాస్కరరావు, అశోక్ కుమార్, నరేష్, తారకేశ్వర రావు, రామ గణేష్, గోపాల్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో జై కిసాన్ జై భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రతినెల లో జరిగే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా జై కిసాన్ జై భారత్ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు దుప్పాడ రైతు భరోసా కేంద్రం సందర్శించి వివరాలు కనుగొన్నారు. పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్ వంశీకృష్ణ విద్యార్థులకు రైతులు పండించే పంటల గురించి వివరించారు .పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముక అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుజ్యోతి, డీన్ జామి చిన్న, త్రినాధ నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు

ఆరోగ్య శ్రీ పథకం లబ్ధి అందరికీ అందాలి : ఐటిడిఏ పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర - సీతంపేట : ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వచ్చే లబ్ధి అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ అందాలని ఐటిడిఏ పీవో కల్పనకుమారి అన్నారు. గురువారం ఐటిడిఏ పరిధిలోగల పీహెచ్ సీ వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుంచి 25 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం పెంచిందని, దీనిపై ఆసుపత్రికి వచ్చే రోగులకు, గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చాలా గిరిజన గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకంపై పూర్తి స్థాయిలో అవగాహన లేదని, కాబట్టి అలాంటివారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్య శ్రీ సేవలు అందించే ప్రయివేట్ ఆసుపత్రుల సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఆరోగ్య మిత్రల సమాచారం ఆసుపత్రుల వద్ద ప్రదర్శించాలని అన్నారు. రోగులు ఆసుపత్రిలో జాయిన్ అయిన వెంటనే ఆరోగ్య శ్రీ పథకం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆరోగ్య శ్రీ పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. అప్పారావు, శ్రీకాకుళం ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రకాష్ రావు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపు కోసం అందరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - సీతంపేట : మండల కేంద్రంలో గల క్యాంప్ కార్యాలయం మండలం లో టిడిపి ముఖ్య నాయకులతో గ్రామస్థాయి లో పార్టీ బలోపేతం గురించి,భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం వేగవంతం చేయటం మరియు తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో గెలుపు దిశగా అందరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పడాల భూదేవి తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు అంతా కలిసికట్టుగా పనిచేసిపార్టీగెలుపు గురించి, నాయకులకు, కార్యకర్తల కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సవర కుంపి,సవర మంగయ్య,సవర కూర్మారావు, సవర బాలరాజు,సవర అక్కరాజు, సవర సిమ్మయ్య, సవర శరత్ కుమార్, మోహనరావు, సవర చిన్నారావు, మల్లేష్, సవర వెంకటేష్ పాల్గొన్నారు.

మూడో రోజు కొనసాగిన ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర - సీతానగరం : ఆడుదాం ఆంధ్రా క్రీడలు మూడోరోజుగురువారం కూడా జరిగాయి. మండలంలోని జోగమ్మపేటలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల మైదానంలో, సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో, బూర్జ, గాదెలవలస, నిడగల్లు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహించారు ఆడుదాం ఆంధ్రాలో క్రీడలు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్ మింటన్, ఖోఖో, కబడ్డీ ఆటలు ఆడటం జరుగుతుందని ఎంపిడిఓప్రసాద్ చెప్పారు. జోగమ్మపేట, సీతానగరం, బూర్జ, నిడగల్లు, గాదెలవలస, ఆర్ వెంకమ్మపేట, మరిపివలసలలో ఉన్నతపాఠశాలల మైదానంలో జరుగుతున్న క్రీడలను ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణ, ఎస్ఐ ఎం.రాజేష్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ప్రజా ప్రతినిదులు, సచివాలయం సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిద సచివాలయంల సిబ్బంది, సెక్రటరీలు పాల్గొన్నారు.

34వ డివిజన్లో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 34వ డివిజన్ 41వ సచివాలయ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే లబ్ధి పొందిన ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. స్థానిక సమస్యలు ఉంటే చెప్పాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ అభివృద్ధి పాలన సాగుతుందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయన్నారు. దీంతో ప్రభుత్వం పట్ల ప్రజలలో సానుకూల స్పందన ఏర్పడుతుందన్నారు. రాజకీయాల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందివ్వడమే జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని పునరుద్ఘాటించారు. నగరంలో కోలగట్ల వీరభద్ర స్వామి నేతృతంలో అన్ని ప్రాంతాలలో అభివృద్ధి నిరాటంకంగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు బాలి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంబంగి సోదరులును కలిసిన వెంకటేష్

విశాలాంధ్ర - బొబ్బిలి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల కొన్ని రోజుల క్రితం మండల యువజన విభాగ అధ్యక్షులును నియమించిన నేపథ్యంలో బొబ్బిలి మండలానికి యువజన విభాగ అధ్యక్షుడిగా నేమాపు వెంకటేష్ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులతో కలసి భారీ ర్యాలీగా విచ్చేసి ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను వేణుగోపాల్ నాయుడు అభినందిస్తూ పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని రాబోయే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంకిలి శాంతకుమారి మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, సీతయ్య పేట సర్పంచ్ బోను తిరుపతి వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కాంగ్రెస్ పార్టీ139 వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో పేద.బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని, భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ రోజున భారతదేశం అగ్రదేశాలతో పోటీగా నిలబడే శక్తికి కాంగ్రెస్ పార్టీ పాలనే కారణమని. దేశం కోసం ప్రాణాలు అర్పించిన దివంగత ఇందిరాగాంధీ. స్వర్గీయ రాజీవ్ గాంధీ త్యాగాలే అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పిసిసి ప్రధాన కార్యదర్శి డోల శ్రీనివాస్, పటణ అధ్యక్షులు సుంకరి సతీష్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, జమ్ము ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ ఎమ్మెల్యేకు సీటు దక్కేనా..!

విశాలాంధ్ర - రామభద్రపురం : బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన. అప్పల నాయుడుకు బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ రాదని జోరుగా సాక్షాత్తు వైసిపి కార్య కర్తలు నాయకులు ప్రసారం చేసు కుంటున్నారు. దినంతటికీ కారణం ఆయన ముక్కు సూటిగా ప్రవర్తించడమే కారణమని చర్చించు కుంటున్నారు. ఏదైనా ఒక పని మీద ఎమ్మెల్యే వద్దకు వెళ్ళితే అవుతుందంటే అవుతుంది అవ్వదంటే అవ్వదని కరాకండిగా చెప్పడమే ఈయన మనస్తత్వం. ఈ రోజుల్లో ముక్కుసూటిగా మాట్లాడే మనిషి ఎవరికీ నచ్చదు. ఒక ఉద్యోగాన్ని పదిమందికి ఇస్తానని మాయమాటలు చెప్పడం అతనికి నచ్చదు. అందుకే ఆయనపై కొంతమంది వ్యక్తులు ఎన్నికల్లో ఎమ్మెల్యే గారికి టికెట్ రాదు అని ప్రసారం చేస్తున్నారు. 20 19 ఎన్నికల్లో రామభద్రపురంలో వైసీపీ పార్టీ 0 స్థాయిలో ఉండేది. జగన్మోహన్ రెడ్డి వేవులో 0 స్థాయి నుండి పార్టీ క్రమేపి బలపడి మాజీ మంత్రి సృజన కృష్ణ రంగారావు పై 6000 ఓట్లు పైచిలుకలు దాటి మెజార్టీతో గెలుపొంది ఈయన గెలుపొందడానికి కారణం రాజులు ఎవరికి అందుబాటులో ఉండరని కార్యకర్తల్లో కొంత అసంతృప్తి ఉండేది. అలాగే వైసీపీ నుండి వీడి తెలుగుదేశం పార్టీలో చేరి గనుల శాఖ మంత్రి పదవి చేపట్టారు. మంత్రి అయ్యాక నాయకులకు కార్యకర్తలకు మరింత దూరం అయ్యారు. ఆ మంత్రి పదవే ఆయన 2019 ఎన్నికలలో ఓటమికి కారణమయ్యింది. ఈ అవకాశాన్ని సంపంగి లాభపరుచుకొని నియోజకవర్గంలో ఉన్న బీసీలను తన వైపుకు తిప్పుకొని ఎమ్మెల్యే గాగెలుపొంది చరిత్ర సృష్టించి, ప్రోటెం స్పీకర్ గా ఎన్నికయ్యారు. ఈ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జీ శ్రీనివాసరావు చిన్న శ్రీను టికెట్టు ఆశిస్తున్నట్టు తెలుస్తుంది. ఈయన ఎ చర్ల, ఎస్ కోట, బొబ్బిలి, నియోజకవర్గాలలో ఏదో ఒక చోట నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారనిజోరుగా జిల్లాలో ప్రచారం జరుగుతుంది. ఎచ్చర్లలో సిట్టింగ్ ఎమ్మెల్యే గొర్ల కిరణ్ కుమార్, మరియు ఈయన బంధువురణస్థలం ఎంపిపి కూడా వైసిపి నుండి ఈసారి ఎలాగైనా టికెట్టు దక్కించుకునే ప్రయత్నంలో ఉన్నారు. మరో నియోజకవర్గమైన ఎస్ కోట కూడా, శ్రీనివాసరావు గట్టిగా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. బొబ్బిలిలో ఎమ్మెల్యే పై ఇటీవల చేపట్టిన సర్వేలలో గ్రాఫ్ సరిగా లేకపోవడంతో టికెట్టు సంబంగి రాదని ప్రచారం జరుగుతుంది. ఇక్కడ బొబ్బిలి రాజుల మీద చిన్న శ్రీను ను పెడితే. నియోజకవర్గంలో వెలమ, కాపు సామాజిక కులాలకు చెందిన వారు 50 శాతం దాటి నారు. అందుకే బొబ్బిలిపైనే చిన్న శ్రీను టికెట్ కొరకు ఎక్కువగా ఆశిస్తున్నారని జిల్లాలో జోరుగా చర్చి జరుగుతుంది. ఒకవేళ టికెట్టు చిన్న శ్రీనుకి వస్తే బొబ్బిలిలో రాజులు చిన్న శ్రీను మధ్య పోటీ రసవత్తరంగా ఉంటుందని పలువురు విశ్లేషకులు ఇప్పటినుండే చర్చించు కుంటున్నారు. అలాగే రాజులు కూడా నియోజక వర్గంలో వైసీపీని ఖాళీ చేయడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈసారి ఎలాగైనా తెలుగు దేశం పార్టీ నుండిభారీ మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలుపొంది మంత్రి పదవి దక్కించుకోవాలని చూస్తున్నారు. అలాగే రామభద్రపురం మండలంలో మరో నాలుగు, ఐదు పంచాయతీల వైసిపి పార్టీకి చెందిన సర్పంచులు రాజులకు నిరంతరం టచ్ లో ఉన్నారు. వీ రు కూడా రెండు మూడు రోజుల్లో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఖాయం అనిపిస్తుంది. రామభద్రపురంలో ఇదే పరిస్థితి కొనసాగితే 24 సార్వత్రిక ఎన్నికలలో బొబ్బిలి రాజులు విజయం సునాయాసంగా ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ సంబంగి కి టికెట్ వస్తుందో లేదో సంక్రాంతి తర్వాత వైసిపి ప్రకటించే జాబితాలలో పేరు ఉంటుందో లేదో ఎదురు చూడాల్సిందే.

వైసీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పార్వతీపురం మండలంలో గల గోపాల పురం పంచాయతీ టిడిపి మాజీ సర్పంచ్. నాయకులు కార్యకర్తలు వైసీపీలో చేరారు గౌ.సీ.ఎం.వైయస్. జగన్మోహన్ రెడ్డి గారి సుపరిపాలనమెచ్చి స్థానిక శాసనసభ్యులు శ్రీ అలజంగి జోగారావుగారి నాయకత్వం నచ్చి టిడిపి వర్గం మొత్తం వైసీపీలో చేరింది స్థానిక సర్పంచ్ పెంట ప్రవంతి రమణ ల ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలందరికీ సాదర స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు వైసీపీ కండువా వేసిన మరుక్షణమే జగనన్నకు జోగన్నకు జేజేలు కొట్టిన గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గం ప్రజలందరూ ఓట్లు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని నూటికి నూరు శాతం అభివృద్ధి చేస్తానని కోరారు.

క్రీడలను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర

విశాలాంధ్ర, పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం: గురువారం గుమ్మ లక్ష్మీ పురం మండల కేంద్రంలో హెచ్ గ్రౌండ్ వద్ద నిర్వహించిన ఆడదాం ఆంధ్ర కార్య క్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు మాట్లాడుతూ క్రీడా సంస్కృతిని, క్రీడా స్ఫూర్తిని గ్రామస్థాయి నుండి పెంచడానికి, తద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని యువతలో నింపడానికి, క్రీడా నైపుణ్యం పెంపొం దించడానికి, మట్టిలో మాణిక్యం వంటి ఆటగాళ్లను వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్ర గొప్ప వేదికగా మారింది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్రీడలను అందరు క్రీడాకారులు ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టు గా ఈ క్రీడలను జయప్రదం చేయాలని మీయొక్క క్రీడా నైపుణ్యం బయటకు తీయాలని అన్నారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమం కు ఎంపీడీవో సాల్మన్ రాజు, స్థానిక సర్పంచ్ బత్తాడ గౌరీ శంకర్రావు, స్థానిక వ్యాపారవేత బి.ఎల్.రావు, సచివాలయం సిబ్బంది, పీఈటీలు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో మోసం

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లిలో గురువారం నియోజకవర్గ కార్యకర్తలుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రైతులు పండించిన పంట కొనుగోలు అవకతవకలు చేస్తున్నా రన్నారు.ప్రతి క్వింటాకు 5 కేజీలు నుండి 8కేజీలు వరకు మార్జిన్ తీసుకొని రైతులను పొట్టకొడుతున్నారు. ప్రజలు అందరు వైసిపి పాలనలో ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ప్రతి గ్రామం త్వరగా పూర్తి చెయ్యాలిని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న మోసలను ప్రజలుకు వివరించాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, తిరుమలరాజు కిరణ్ కుమార్ రాజు, తాడ్డే సన్యాసి నాయుడు, సారేపాక సురేష్ బాబు,రెడ్డి గోవింద,బలగం వెంకట రావు, మహంతి అప్పల నాయుడు, నియోజకవర్గ మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ మూర్తి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మునిసిపల్ జగన్నాధపురంలోని ఎంఇపి పాఠశాలలో చదువుతున్న కొమ్ము సాత్విక్ నవోదయ పరీక్షల్లో 6వ ర్యాంకు సాధించాడు. అయితే ఈనెల 28వ తేదీ లోపు విజయనగరం జిల్లా తాటిపూడి నవోదయకి వెళ్లి జాయిన్ అవ్వాల్సి ఉంది. అయితే తండ్రి కొమ్ము చంటిబాబు దివ్యాంగుడు కావడంతో ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచారు హెడ్ కానిస్టేబుల్ (పిసి 1273) కె. కృష్ణమూర్తి. సాత్విక్ ప్రయాణానికి సరిపోయిన డబ్బులు సరిపడలేదు దీంతో పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తికి సమాచారం అందించగా బుధవారం ప్రయాణం ఖర్చులు నిమిత్తం 2000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. మానవతా దృక్పథంతో కృష్ణ మూర్తి చేసిన సహాయానికి పలువురు అభినందించారు.